

5 లో

పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో దయాకర్‌రెడ్డి పర్యటన


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 31, మార్చి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# యుద్ధానికి సిద్ధం కావాలి

### కార్యకర్తల సమావేశంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర పిలుపు




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**


భారతీయ జనత పార్టీ ఖమ్మం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఖమ్మం అసెంబ్లీ విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ కార్యాచరణ గురించి చర్చించారు. సలహాలు, సూచనలను కార్యకర్తలను అడిగి మిగతా 2లో..

### బూటకపు పార్లమెంటు ఎన్నికలను బహిష్కరించాలంటూ

# వెలసిన కరపత్రాలు


**కెరటం న్యూస్ మార్చి 30 దుమ్ముగూడెం**





బూటకపు పార్లమెంటు ఎన్నికలను బహిష్కరించాలంటూ దుమ్ముగూడెం మండలంలో రేగుబల్లి, తూరిబాకా గ్రామ శివారులో మావోయిస్టు కరపత్రాలు వెలిశాయి శుక్రవారం రాత్రి మావోయిస్టు సానుభూతిపరులు ఈ గ్రామాలలో వేసి ఉంటారని మండల ప్రజలు భావిస్తున్నారు ఈ కరపత్రాలలో బూటకపు పార్లమెంటు ఎన్నికలను బహిష్కరించాలని, బ్రాహ్మ ణీయ హిందుత్వ పాసిస్తూ భారతీయ జనతా పార్టీని తన్ని తరమండి, బ్రాహ్మణీయ హిందుత్వ పాసిస్తు భారతీయ జనతా పార్టీతో అంట కాగే పార్టీలన్నిటినీ తన్ని తరమండి, సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలను అమలు చేసే ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని మిగతా 2లో..

## బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర విస్తృత పర్యటన





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

శనివారం ఖమ్మం నగరంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రధానంగా ఖమ్మం పట్టణంలోని అనుముల లింగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన దళిత మోర్చా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కోటమర్తి

మిగతా 2లో..



## క్రైస్తవులకు నామ ఈస్టర్ శుభాకాంక్షలు

- చెడుపై మంచి విజయమే ఈస్టర్
- ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, మిగతా 2లో..

## జిపి వర్కర్లపై వేధింపులను అరికట్టాలి

- జిపి వర్కర్ల పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలి
- సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ధర్నా

3 లో






# బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర విస్తృత పర్యటన

(మొదటిపేజీ తరువాయి..)

వెంకట్ సోదరుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, దొంగల సత్యనారాయణ, దుద్దుకూరి, వెంకటేశ్వర్లు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం 59వ డివిజన్ దానవాయిగూడెంలో నూతనంగా నిర్మాణం చేయనున్న శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థాన శంకుస్థాపన కార్యక్రమంలో శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన ఖమ్మం భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఈ కార్యక్రమం లో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, దొంగల సత్యనారాయణ, దుద్దుకురి వెంకటేశ్వర్లు జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి అనంత ఉపేందర్, నాగేశ్వరరావు, డివిజన్ రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఖమ్మం పట్టణంలోని 59వ డివిజన్ దానవాయిగూడెంలో గల యాదవ కమ్యూనిటీహాల్ లో జరిగిన బీజేపీ అర్బన్ టౌన్ జనరల్ సెక్రటరీ ఏపూరి నాగేశ్వర్ రావు



సోదరుడి కూతురి వివాహం లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోద్ రావు గారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, దొంగల సత్యనారాయణ, దుద్దుకురి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, అనంత ఉపేందర్, ఏపూరి నాగేశ్వరరావు, గజ్జల శ్రీనివాస్, రమేష్, దికొండ శ్యామ్ సుందర్,తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ ఐడిఏ కొండాయి గూడెంలో శ్రీ అంకమ్మ ,శ్రీ మహాలక్ష్మమ్మ ,శ్రీమద్ది రావమ్మ, శ్రీ ముత్యాలమ్మ అమ్మవార్ల విగ్రహ పునః ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోద్ రావు గారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ,దొంగల సత్యనారాయణ, దుద్దుకురి వెంకటేశ్వర్లు, అల్లిక అంజయ్య, శ్యామ్ రాథోడ్, చావా కిరణ్, కుమిలి శ్రీనివాస్,మంద సరస్వతి , అనంత ఉపేందర్, ఏపూరి నాగేశ్వరరావు, గజ్జల శ్రీనివాస్, రమేష్, దికొండ శ్యామ్ సుందర్,తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం పట్టణంలోని శ్రీరామగిరి ప్రాంత రామాలయంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్,ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, అనంత ఉపేందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, గజ్జల శ్రీనివాస్,డికొండ శ్యామ్ సుందర్,తదితరులు పాల్గొన్నారు. 8వ డివిజన్ బాలపేటలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు భూక్యా కృష్ణ రాథోడ్ గారిని వారి స్వగృహంలో ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారు కలిశారు. ఈ సందర్భంగా తనను కల్సిన స్థానిక గిరిజన రైతులతో మాట్లాడారు. వారి భూసమస్యలను తెల్సుకుని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## బూటకపు పార్లమెంటు ఎన్నికలను బహిష్కరించాలంటూ

# వెలసిన కరపత్రాలు

(మొదటిపేజీ తరువాయి..)

వ్యతిరేకించండి, విప్లవ రాజ్యాధికార సంస్థలను నిర్మాణం చేయండి బలోపేతం చేయండి తెలంగాణ రాష్ట్ర కమిటీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)అని కరపత్రాలలో పేర్కొన్నారు జనసంచారం బాగా ఉండే ప్రాంతాలలో ఈ మావోయిస్టు కరపత్రాలు వేయడతో , ప్రధాన రెండు జాతీయ పార్టీలను ఉద్దేశించి కరపత్రాలలో పేర్కొనడంతో మండలంలో ఈ కరపత్రాల అంశం చర్చి నియాంశం అయింది.

# క్రైస్తవులకు నామ ఈస్టర్ శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి..)

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మానవాళికి పాప విముక్తిని కల్పిస్తూ ఏసు క్రీస్తు తనని తాను త్యాగం చేసుకున్న రోజు గుడ్ ఫ్రైడ్ అయితే..తిరిగి వచ్చిన రోజు ఈస్టర్ ఎంతో పవిత్రమైనదని అన్నారు. దేవుడు తిరిగొచ్చినందుకు ఈస్టర్ ని సందడిగా జరుపుకుంటారని, క్రైస్తవులు ఏసుని నిజమైన దేవుడిగా గుర్తించిన రోజే ఈస్టర్ అన్నారు. చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని చెప్పడమే ఈస్టర్ ఆంతర్యం అన్నారు. ఈ రోజున ప్రార్థనలు చేస్తారు, విందులో పాల్గొంటారు. ఎగ్ రోలింగ్, ఎగ్ ట్యాపింగ్, ఎగ్ డెకొరేషన్ వంటి సాంప్రదాయ ఈస్టర్ గేమ్‌లు ఆడతారని తెలిపారు. ఈస్టర్ సందర్భంగా క్రైస్తవులకు, సన్నిహితులకు, స్నేహితులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రేమ, శాంతి, అహింసా మార్గంలో మానవాళి యావత్తూ నడుచుకోవాలని యేసుక్రీస్తు చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. ప్రాణత్యాగం చేసిన క్రీస్తు మూడో రోజే సజీవుడై తిరిగొచ్చిన పవిత్ర దినం ఈస్టర్ అని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందంవెల్లివిరియాలని ప్రార్థిస్తూ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.సత్యం పట్ల విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపిన మహిమాన్వితమైన రోజు ఈస్టర్ అని కొనియాడారు. దేవుని దయతో అందరి హృదయాల్లో శాంతి, ఆనందాలు నిండాలని కోరుకుంటూ హ్యాపీ ఈస్టర్ అన్నారు. మీకు ఆనందం , ఆరోగ్యంతో కూడిన ఆశీర్వాదం ఆ దేవుడు అందించాలన్నారు. ఏసు ప్రేమ , త్యాగం గురించి ప్రతిబింబించే సమయం ఇతరులకు సేవ చేయడానికి మీకు స్ఫూర్తినివ్వాలన్నారు.యేసుక్రీస్తు మరణాన్ని జయించి పునరుత్థానం పొందడానికి సూచికగా ఈస్టర్ ను ఘనంగా జరుపుకుంటారని అన్నారు. యేసుక్రీస్తు పునరుత్థానం క్రైస్తవ చరిత్రలో ఒక కీలకమైన సంఘటన అని, మరణం అంతం కాదని పాప విముక్తి కొత్త జీవితానికి ఇది నాంది అనే ఒక ఆశను ప్రజలకు అందిస్తుందని నామ నాగేశ్వరరావు అన్నారు.

# యుద్ధానికి సిద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి..)

తెలుసుకున్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంట్ స్థానం నుండి మనం గెలిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తెచ్చుకొని ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా , అధ్యక్షులు గల్లా సత్యనారాయణ గారు ,పార్లమెంట్ ప్రభారీ శ్రీకాంత్ గారు , బీజేపీ రాష్ట్ర నాయకులు సాగర్,జిల్లా జనరల్ సెక్రటరీ శ్యామ్ రాథోడ్,ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు , ఉపాధ్యక్షురాలు



మంద సరస్వతి,జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్ర శేఖర్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి రవీంద్ర,అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య,మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత,బీజేపీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్, తాజునోత్ భద్రం నాయక్, కుమిలి శ్రీనివాస్ పొట్లపల్లి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నామ ఖమ్మం జిల్లా పర్యటన

- **పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పంట పొలాల పరిశీలన**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం తెలిపింది. ఉదయం 10.గంటలకు పాలేరు జలాశయ సందర్శన, 11 గంటలకు నేలకొండపల్లి మండలం లో ఎండిపోయిన పంటల సందర్శించి, పరిశీలిస్తారు12 గంటలకు ఖమ్మం జిల్లా BRS పార్టీ కార్యాలయంలో జరిగే మీడియా సమావేశంలో నామ పాల్గొంటా రు. ఈ కార్యకక్రమాల్లో రాజ్యసభ సభ్యులు శ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ , మాజీ శాసనసభ్యులు, జిల్లా నాయకులు పాల్గొంటారని క్యాంప్ కార్యాలయం పేర్కొంది.

# సజీవుడు యేసు క్రీస్తు



**మొండితోక స్టాలిన్, కెరటం న్యూస్ ప్రతినిధి**
సహజంగా ఒక్కోసారి ఒక్కొక్కరి మరణం మనిషిలో ఆలోచనలను రేకెత్తిస్తుంది, కానీ రెండు వెయిల సంవత్సరాలుగా ఒక వ్యక్తి యొక్క మరణాన్ని జ్ఞాపకం తెచ్చుకుంటున్నారంటే, అది ఒక విప్లవాత్మకమైన ఆధ్యాత్మిక చరిత్రను రాసినవాడై, కోట్ల మంది తల రాతను మార్చిన వాడై ఉంటే తప్పా ఇది సాధ్యపడకపోవచ్చేమో....
ఆ మార్పునకు కారకుడైన యేసు క్రీస్తు అనబడు ఓ ఆధ్యాత్మిక శక్తి బేత్లెహేము లో పుట్టి మునుపెన్నడూ లేని ఆధ్యాత్మిక బోధలు చేసి, ఆయన జీవించినపుడు చెప్పిన విధంగా చనిపోయి మూడు దినములకి లేచిన మహా పురుషుడు జీవితాన్ని ఇప్పటి మానవ తరం అనుకరించడం అసాధ్యమే..
యేసు క్రీస్తుని సిలువ వేసిన మూడు దినములకి ఆయనని దేవుడు సమాధి నుండి లేపెనని బైబిల్ బోధిస్తుంది (మత్తయి సువార్త 28 అధ్యాయం 5 మరియు 6 వ వచనం వరకు) . దీనికి నిజ నిరూపణ కోసం శాస్త్రవేత్తలు అనేక ప్రయోగాలు చేసారు.. దీనికి సంబంధించి క్రీస్తు బోధలు అనుసరించే వారు ఈస్టర్ పండుగను ఆచరిస్తారు, ఆచారణాత్మకంగా ఇది క్రీ.శ. 2 వ శతాబ్దం నుండే ఈ పండుగ ఆచరణలోనికి వచ్చింది.. దీనిని కొన్ని కొన్ని దేశాల్లో వేరు వేరు రకాలుగా జరుపుకుంటారు.. జర్మనీ,పోలాండ్, తూర్పు యూరప్‌లో ఈ పండుగను గుడ్లతో, కుందేళ్ళ బొమ్మలతోను జరుపుతారు ఎందుకంటే దీనిని పునర్జన్మకి ప్రతీకగా అక్కడి వారు విశ్వాసం చూపుతారు,వాస్తవానికి ఈస్టర్ అనేది జర్మన్ల అన్య దేవత పేరు, వారు ఈ పండుగను వసంతకాలానికి ముందు జరుపునే పండుగగా ఆచరిస్తారు, కాలక్రమేణా , ఇది యేసు క్రీస్తు లేచిన దినంగా జరపడం మొదలుపెట్టారు. క్రీస్తు ఈ కాలమందు పాస్కా బలి కాబడ్డారని, తరువాత ఆయన మూడు దినములకి మరణపు ముల్లుని విరచి సమాధిలో నుండి తిరిగి లేచెనని బైబిల్ చెప్తుంది... వాస్తవానికి యేసు బోధలు ప్రపంచంలో అనేకుల పాపులని, కఠినాత్ములని కనికరించే వారినిగా మార్చింది, క్రీస్తుని అనుసరిస్తూ మరణించే వారు తిరిగి క్రీస్తులా పునరుజ్జీవనం చెందుతారని, మరణించిన వారంతా లేచి తిరిగి క్రీస్తు తాను వారి కొరకు సిద్ధపరచిన పరలోకమునకు తీసుకువెళ్తాడని వారి ప్రగాఢ నమ్మకముగా బైబిల్ సారాంశం పొందుపరచబడింది..
మన భారత దేశంలో అనేక రకాల క్రైస్తవ సంఘాలు ఉన్నప్పటికీ ఈ పండుగని ఘనంగా నిర్వహిస్తారు.. ఏది ఏమైనా క్రీస్తు యొక్క బోధలు ఆయన మహిమలు మానవ జీవితంలో చెడు క్రియలను ముగించుకుని మానవులుగా మానవత్వం కలగలిసిన మనుషులుగా జీవించడానికి మానవ సంబంధాలని మెరుగు పరుచుకొని నిస్వార్థమైన జీవితంలో ముందుకు నడిచి, నైతిక విలువలు కలిగిన ప్రశాంతమైన జీవనంలో ముందుకు వెళ్ళడానికి ఆయన జీవితం ఎన్నో ఉదాహరణలతో నిండి ఉందని అనడంలో అతిశయం లేదనే చెప్పాలి.

## కేంద్ర బలగాలతో గార్ల మండలంలో పోలీస్ కవాతు



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా మండల ప్రజలు సహకరించాలని గార్ల ఎస్ఐ ఎన్. జీనత్ కుమార్ అన్నారు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు గార్ల మండలంలోని ముద్దివంచ, మద్రిగూడెం గ్రామపంచాయతీలలో శనివారం 40 మంది బిఎస్ఎఫ్ కేంద్ర సాయుధ బలగాలతో భారీ కవాతు నిర్వహించారు అనంతరం సాయుధ బలగాలకు ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా గార్ల ఎస్ఐ జీనత్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు ఓటు హక్కును పారదర్శకంగా వినియోగించాలనే భరోసా కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని తెలిపారు, ఎన్నికల కోడ్ నిబంధనలో భాగంగా గార్ల మండల వ్యాప్తంగా కేంద్ర బలగాల పోలీసుల నిఘా నీడలో ఉందని గుర్తు ఎరిగి నడుచుకోవాలని గ్రామాలలో ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించి గొడవలను సృష్టించాలని చూసిన వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ కవాతులో హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ కానిస్టేబుల్ మంగీలాల్ శ్రీనివాస్ సిరాజ్ పాషా హోంగార్డులు రాము బీఎస్ సిబ్బంది పాల్గొన్నారు...

## జిపి వర్కర్లపై వేధింపులను అరికట్టాలి




**నేలకొండపల్లి కెరటం న్యూస్:** కొనిజర్ల మండలంలోని ఆంజనేయపురం గ్రామంలో ఆ గ్రామ ప్రత్యేక అధికారి గ్రామపంచాయతీ సిబ్బంది భూక్య ప్రసాద్ పై చేస్తున్న వేధింపులను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వర రావు, పి రామదాసు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలను చెల్లించాలని అడిగిన జిపి వర్కర్ భూక్య ప్రసాద్ పై ఆ గ్రామ ప్రత్యేక అధికారి వేధింపులకు గురి చేయడంతోనే తీవ్ర మనస్థాపానికి గురైన భూక్య ప్రసాద్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. కింది స్థాయి ఉద్యోగులపై పై అధికారులు నిత్యం వేధింపులకు గురి చేస్తున్న పట్టించుకోకపోవడం దారుణమమన్నారు. గ్రామపంచాయతీలో సిబ్బంది వెట్టి చాకిరి చేస్తూ నెలలు గడుస్తున్న వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారమై సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వేతనాలు సకాలంలో అందకపోవడం, మరోవైపు పైఅధికారుల వేధింపులతో జిపి వర్కర్లు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి కింది స్థాయి ఉద్యోగులపై వేధింపులను నిలిపివేయాలని, ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ప్రసాద్ వైద్య ఖర్చులు ప్రభుత్వమే పూర్తిగా భరించాలని, వారి పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సంఘం నాయకులు రహీమతుల్లా, వీరబాబు, తేజవత్ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వీరయ్య, అనిత, వంగూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి




**చింతకాని, కెరటం న్యూస్:** విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పేర్కొన్నారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శనివారం నిర్వహించారు. పదో తరగతి అనంతరం విద్యార్థులు అందరూ ఉన్నతంగా రాణించాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్య విద్యార్థి జీవితంలో అతి ముఖ్యమైనదని విజయవంతంగా దాన్ని పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బోల్ల గోపీచంద్, రేణుక, శ్రీనివాస్, భీమల్ ,నాగేశ్వరరావు, వినీల , పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శ్యాంను పరామర్శించిన మంత్రి సీతక్క కుమారుడు ధనసరి సూర్య



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:**క్రైమ్ రిపోర్టర్ నల్లి శ్యామ్ పై జరిగిన దాడి గురించి తెలుసుకున్న తెలంగాణ పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క కుమారుడు, మహబూబా బాద్ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ ధనసరి సూర్య శనివారం ఫోన్లో పరామర్శించా రు. దాడి జరిగిన విషయ%శ% తెలియడంతో తాను దిగ్భ్రాంతికి లోనయ్యానని, ప్రజాస్వామ్యంలో విలేకరులపై ఇలాంటి దాడులు జరగడం శోచనీయమని, దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నల్లి శ్యామ్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఇలాంటి పరిస్థితులు పునరావతం కాకుండా చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. జరిగిన విషయం మంత్రి సీతక్క దృష్టికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. త్వరలో ఇంటికి వచ్చి కలుస్తానని, అప్రమత్తంగా ఉండాలని ధనసరి సూర్య జర్నలిస్ట్ శ్యామ్ నల్లి కు ధైర్యం చెప్పారు.

## కూచిపూడి బాబారాణికి నివాళులర్పించిన కొండబాల



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఇటీవల చింతకాని గ్రామంలో మరణించిన పిఏసిఎస్ నాగులవంచ మాజీ చైర్మన్ కూచిపూడి అప్పారావు భార్య కూచిపూడి బాబా రాణి ఫోటోకు పూలు వేసి నివాళులర్పించిన మాజీ మధిర ఎమ్మెల్యే కొండబల కోటేశ్వరరావు, జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్, మాజీ ఎంపీపీ రత్నాకర్, షేక్ జానిమియా, ఆకుల చంద్రయ్య, స్వర్ణ నాగేశ్వరరావు, పునాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కె కేశవరావు కలిసిన ఎడ్ల శ్రీరామ్ యాదవ్



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** శనివారం గార్ల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ ఎడ్ల శ్రీరామ్ యాదవ్ కె కేశవరావు ని వారి స్వగృహంలో జి హెచ్ ఎం సి కో ఆప్షన్ మెంబర్ కిషన్ సింగ్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ శేషు నారాయణలతో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు...

## మంగపతి రావు వర్ధంతిని జయప్రదం చేయండి



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** ఏప్రిల్ 1వ తేదీన సోమవారం ఉదయం 8 గంటలకు గార్ల మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగే సిపిఎం సీనియర్ నాయకులు ఐతవు మంగపతిరావు వర్ధంతి ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్ధంతి సభకు సిపిఎం జిల్లా నాయకులు హాజరు అవుతారని ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల జిల్లా,మండల నాయకులు, సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ఏప్రిల్ 1న జరిగే ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి

- **విద్యారంగా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం**
- **ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్**

**నేలకొండపల్లి కెరటం న్యూస్ :** ఏప్రిల్ 1వ తేదీన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ పిలుపునిచ్చారు. మహాసభలు జయప్రదం కోరుతూ శనివారం స్థానిక జూనియర్, డిగ్రీ కళాశాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ భగత్ సింగ్, చేగువేరా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో విద్యారంగా సమస్యల




పరిష్కారానికి అనునిత్యం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పోరాడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యారంగా వ్యతిరేక విధానాల్ని తిప్పికొడుతూ, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలపై పోరాడుతున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమే అన్నారు. దేశంలో మతన్మాదాన్ని తరిమికొట్టాలని, కులమతాలకు వ్యతిరేకంగా సమ సమాజ నిర్మాణానికి పని చేస్తున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. నా దేహం ముక్కలైన నా దేశాన్ని ముక్కలు కానీయమని భగత్ సింగ్ స్ఫూర్తితో భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యారంగ సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని మతోన్మాద బిజెపిని చిత్తుగా ఓడించాలని యువతకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాలేరు డివిజన్ విద్యారంగా సమస్యల పరిష్కారానికి నేలకొండపల్లి మండల కేంద్రంలో జరగబోతున్న ఎస్ఎఫ్ఐ డివిజన్ మహాసభలు వేదిక కాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బోడ వెంకట్, షేక్ మౌలానా, వినయ్, సన్నీ రమ్య ప్రియా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకంపై అవగాహన శిక్షణ



**కెరటం న్యూస్ మార్చి 30 దుమ్ముగూడెం:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందికి మేట్లకు శనివారం దుమ్ముగూడెం మండల పరిషత్తు సమావేశ మందిరంలో అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ అవగాహన శిక్షణా కార్యక్రమం లో గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నూతనంగా వచ్చిన మార్పులను ఉపాధి హామీ పథకం రోజు వారి కూలి రేటు రూ 300 లు పెరిగిన విషయాన్ని ఈ కార్యక్రమంలో వివరిస్తూ 300 రూపాయల కూలి ప్రతిరోజు పొందాలంటే ప్రతిరోజు ఎంత పని చేయాలన్న విషయంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఈదయ్య మండల పంచాయతీ అధికారి ఎం ముత్యాలరావు గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ సుకన్య.ఈ.సి.సందిప్ హరినాథ్ , గ్రామ పంచాయతీ కార్యదర్శులు సాంకేతిక సహాయకులు క్షేత్ర స్థాయి సహాయకులు , మేట్లు పాల్గొన్నారు.

## ప్రజల్లో ధైర్యం నింపేందుకు పోలీసుల ఫ్లాగ్ మార్చ్




**మధిర కెరటం ప్రతినిధి:** శాంతి భద్రతలకు విఘాథం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి బోనకల్ పోలీసులు కవాతు నిర్వహించారు. వైరా ఏసీపీ రెహామాన్, మధిర సీఐ డి. మధు, ఎస్సై కె. మధుబాబు ల ఆధ్వర్యంలో బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోనకల్, గోవిందాపురం (ఎల్) గ్రామాలలో సాయుధ బలగాలతో కలిసి పోలీస్ అధికారులు గ్రామంలో తిరుగుతూ ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఏసీపీ రెహమాన్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, దానికి పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా కల్పిస్తున్నామన్నారు.

## వలస ఆదివాసీ గ్రామం మానుగట్టునీ సందర్శించిన మండల అధికారుల బృందం



**కెరటం న్యూస్ మార్చి 30 దుమ్ముగూడెం :** ప్రస్తుత వేసవికాలం ఎండ తీవ్రత దృశ్య గ్రామాలలో త్రాగునీటి పరిస్థితులు ఎలా ఉన్నాయన్న విషయాన్ని తెలుసుకునేందుకు దుమ్ముగూడెం మండల అధికారుల బృందం వలస ఆదివాసి మారుమూల గ్రామము అయిన మానుగట్టునీ శనివారం సందర్శించారు ఈ సందర్భంగా గ్రామం లో త్రాగునీటి సమస్య ఉన్నదా అని గ్రామ ప్రజలను అధికారులు అడిగి తెలుసుకున్నారు . గ్రామ ప్రజలు నీటి సదుపాయం మంచిగానే ఉంది అని గ్రామ ంలో మరో చేతి పంపు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులకు తెలిపారు దీనిపై వెంటనే స్పందించిన అధికారులు. గ్రామానికి నూతనంగా మరో చేతిపంపు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామస్తు లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య ఎంపీ ఓ ముత్యాలరావు మిషన్ భగీరథ ఇన్ ట్రా డిప్యూటీ ఈఈ శ్రీనివాస్ రావు గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొనినారు.

# పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో దయాకర్‌రెడ్డి పర్యటన







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం పర్యటించారు. పర్యటన లో భాగంగా 59వ డివిజన్ దానవాయి గూడెంలో జరిగిన రామాలయ శంకుస్థాపనలో, ఒకటవ డివిజన్ అంకమ్మతల్లి దేవాలయ పున:ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఖమ్మం నగరంలోని ఉషాహరి కన్వెన్షన్ లో జరిగిన ఓణీల అలంకరణ, ధంసలాపురం, ఎస్ఆర్ కన్వెన్షన్, ఎం.ఎస్ కన్వెన్షన్, రఘునాథపాలెం మండలం పుటాణితండాలో, కూసుమంచి మండలం పాలేరులో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు.

# వాల్టా యాక్ట్ రియాల్టర్స్‌కు అవసరం లేదా..?



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మున్సిపాలిటీలో ఇంటి పర్మిషన్ తీసుకోకుండానే బోర్లు వేస్తున్న మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వాల్టా యాక్ట్ 2002 ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా నూతన బోర్ వేల్స్ వేయ రాదని వేసినచో చట్టపరమైన చర్యలు తీసుకోనబడతాయని మున్సిపల్ కమిషనర్ తెలియజేసినప్పటికీ కొంతమంది బడా రియల్ ఎస్టేట్ యజమానులు పలుకుబడి ఉపయోగించి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా బోర్ వేస్తున్నా ఎటువంటి చర్యలు తీసు కోకపోవటం గమనార్హం. సామాన్యులు ఇంటి పర్మిషన్కు రోజులు తరబడి, నెలలు తరబడి తిరిగిన ఎటువంటి అనుమతులు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి పర్మిషన్ వచ్చిన తర్వాత బోరు వేసుకోవాలి కానీ అది అలా జరగడం లేదని కొందరి ఆరోపణ. రియాల్టర్లకు ఒక న్యాయం, మరికొందరికి ఒక న్యాయమా అని మధిరలో నివాస గృహాలు నిర్మించుకునే సామాన్యులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు అందరికీ సహకరించేలా కఠిన చర్యలు తీసుకోవాలని సామాన్యులు అధికారులను వేడుకుంటున్నారు. మున్సిపాలిటీ నుంచి ఏ పర్మిషనైనా సామాన్యులకు అందుబాటులో ఉంటే మంచిదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

- **సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు డిమాండ్**

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు కాంట్రాక్టర్ తో పాటు అధికారులను డిమాండ్ చేశారు. శనివారం ఏరియా హాస్పిటల్ ను ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావుతో కలిసి సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ కార్మికులతో మాట్లాడుతూ నెలకు 12 వేల రూపాయలు చెల్లించాల్సి ఉన్న కేవలం 8 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నట్లు తెలిపారు. జీతం కూడా



8 నెలల నుండి కాంట్రాక్టర్ చెల్లించడం లేదని తేలిందన్నారు. వాస్తవానికి రాష్ట్రంలోని ఏ ఏరియా హాస్పిటల్ లో పనిచేసే పారిశుద్ధ కార్మికుల కైనా 15 వేల రూపాయల వేతనం ఇవ్వాలని అందులో పీఎఫ్ ఈఎస్ఐ కటింగ్స్ 3000 పోగా మిగిలిన 12 వేల రూపాయలు జీతాన్ని చేతికి ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ కాంట్రాక్టర్ చేతివాటం చూపించి మధిరలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు 8000 ఇవ్వటం బాధాకరం అన్నారు . వీరి సమస్యలపై ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించినట్లు తెలియజేశారు. పారిశుద్ధ్య కార్మికుల జీతం చాలా తక్కువగా ఉంటుందని వాస్తవానికి కాంట్రాక్ట్ అండ్ ఎబాల్షన్ యాక్ట్ 1970 ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల శాలరీలో బేసిక్ ను కాంట్రాక్టు ఎంప్లాయిస్ కు అన్వయించాలని కానీ ఇక్కడ ఇష్టారీతిన జీతాన్ని నిర్ణయించడం జరిగిందన్నారు. నెలకు 25వేల రూపాయలు రావలసిన వాళ్లు కేవలం 15 వేల రూపాయల మాత్రమే పొందుతున్నారని మధిర ఏరియా హాస్పిటల్ లో అదికూడా ఇవ్వకపోవడం దారణమన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు రాజు, మోహన్ కుమార్, సతీష్ ,యామిని, సువాసిని, పవిత్ర ,ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద బండి రేవు గ్రామ పటేల్, పూనెం బాబూరావు మృతి





**కెరటం న్యూస్ మార్చి 30**

**దుమ్ముగూడెం:** పెద బందిరేవు గ్రామ పటేల్ ,పూజారి పునెం బాబురావు(74 ) శనివారం అనారోగ్యంతో మరణించారు. గ్రామ పటేల్ గా పూజారిగా ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంలోని ఆదివాసీల పండుగలు జాతర్లను భావితరాలకు తెలిసేలా నిర్వహించడంలో గ్రామంలో పటేలు పూజారి వ్యవస్థను పటిష్టం చేయడంలో బాబురావు ఎంతో కృషి చేశారు. బాబురావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితం అయ్యారు ఆరోగ్యం క్షీణించి శనివారం తుది శ్వాస విడిచారు బాబురావు మరణ వార్త తెలిసిన వెంటనే తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కొమరం దామోదర రావు వారి మృతి దేహాన్ని సందర్శించి,నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దామోదరరావు మాట్లాడుతూ 1970బి90సం దశకంలో కమ్యూనిస్టు ఉద్యమంలో. వ్యవసాయ కూలీ పోరాటాలు, ఫారెస్ట్ వెట్టిచాకిరి, పోరాటాల్లో కీలక పాత్ర పోషించారు. ఆనాటి సిపిఎం పార్టీ నాయకులు బండారుచంద్రరావు, యలమంచి సీతారామయ్య, కొమరం రాజేశ్వరమ్మల,,నాయకత్వంలో ఎమర్జెన్సీ కాలంలో,వ్యవసాయ కూలీరేటు, రెండు రూపాయల కూలీని నాలుగు రూపాయలు పెరుగుదల కోసం చేసిన సమ్మెలో పాల్గొన్నారు,, ఫారెస్ట్ వెట్టిచాకిరి నుండి, కూలీ రేట్లు సాధించటం,, ఒకప్రక్క ఆనాటి నక్సలైట్లు దాడుల నుండి,తప్పించుకుంటూ తునికాకు రేటు 18 పైసలు నుండి 23పైసలు రేటు పెరిగేటట్లు ,,ప్రజలు సహకారం తీసుకుంటూ,పై నాయకత్వం బాటలో, సాధించటంలో కీలక పాత్ర పోషించారనీ తెలిపారు. కుటుంబీకులు గ్రామస్తులు బంధువుల అశ్రునయనాల మధ్య ఆదివాసి గిరిజనసాంప్రదాయాల తో బాబురావుకి దహన సంస్కరణ కార్యక్రమం నిర్వహించారు. బాబురావుకు భార్య భద్రమ్మ నలుగురు కుమారులు ఉన్నారు.

# భ్రూణ హత్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

- **ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) డిమాండ్**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** కాసులకు కక్కుర్తి పడి పసిపిల్లలను గర్భంలోనే చిదిమేస్తు భ్రూణ హత్యలు నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) ఖమ్మం జిల్లా కార్యవర్గం అధ్వర్యంలో ఖమ్మం జిల్లా వైద్యాధికారి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్లు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు భ్రూణ హత్యలు పెరిగిపోతున్నాయని వాటిని నివారించడంలో ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యారని ఆమె విమర్శించారు .డబ్బు కోసం కక్కుర్తి పడి ఇలాంటి భ్రూణ హత్యలకు ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం పాల్పడుతుందని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు . స్కానింగ్ ద్వారా ఆడపిల్ల పుడుతుంది అని తెలుసుకొని వారిని గర్భంలోనే చిదిమేయటం దారుణం అన్నారు. ఇటీవల కాలంలో సూర్యాపేట, ఖమ్మం జిల్లాలలో రెడ్ హ్యాండెడ్గా పట్టు పడటం తెలిసిందే. ఇంకా దృష్టికి రాని అనేక హాస్పిటల్స్ లో ఇలాంటి చర్యలు కొనసాగుతున్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఇన్ని రోజులుగా ఇలాంటి అక్రమ పద్ధతుల్లో భ్రూణ హత్యలు కొనసాగుతున్న జిల్లా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం శోచనీయమన్నారు. అక్రమాలకు పాల్పడిన హాస్పిటల్స్ ను వెంటనే సీజ్ చేయాలని, యాజమాన్యాన్ని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాజకీయ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోకినేపల్లి లలిత, ఆవుల మంగతాయి ,సహాయ కార్యదర్శి శోభ తదితరులు పాల్గొన్నారు.